

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి

డిప్యూటీ సిఎం నారాయణస్వామి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దష్టి పెట్టాలని డిప్యూటీ సి ఎం కె.నారాయణ స్వామి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర శిశు సంక్షేమ, వయోవద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అధ్యక్షతన జిడి నెల్లూరు, పూతలపట్టు నియోజక వర్గాల సమీక్ష ఉప ముఖ్యమంత్రి, చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఎఫ్‌ఓ చైతన్య కుమార్‌రెడ్డితో కలసి నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ స్పందన జగనన్నకు చెబుదాంలో భాగంగా ఎక్కువగా రెవెన్యూ సమస్యలు రావడం జరుగుతున్నదన్నారు. ఈసమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దష్టి పెట్టి పనిచేయాలని తెలిపారు. దీనితో పాటు ఎస్సీ, ఎస్టీ హ్యాబిటేషన్లలో స్మశానవాటికల ఏర్పాటుపై చర్యలు చేపట్టాలని తెలిపారు. జగనన్న లేఔట్లలో మౌలిక వసతుల కల్పనపై అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల్లో మమేకమై కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించాలన్న ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటివరకు ఆరు నియోజకవర్గాల్లో సమీక్షసమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనియోజకవర్గ పరిధిలో కోదలమడుగు, టేకుమంద, మొగలి, కీరమంద, పాలేరు గ్రామాలలో సోలార్ ఫినిషింగ్ నిర్మించాలని, పిఆర్, ఆర్అండ్‌బి రోడ్డుపనులను పూర్తిచేయాలని తెలిపారు. జీడీ నెల్లూరు నియోజకవర్గ ప్రగతిని కలెక్టర్ మంత్రులకు వివరిస్తూ ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలలో భాగంగా... జీడీ నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి రూ.31.8 కోట్లతో 88 గ్రామ సచివాలయాలు మంజూరు కాగా రూ.22.71కోట్లతో 47 భవన నిర్మాణాలు, రూ.18.52 కోట్లతో 85 రైతుభరోసా కేంద్రాలు మంజూరు కాగా రూ.12.25 కోట్లతో 49 ఆర్‌బికె భవనాలు, రూ.9.82 కోట్లతో 56 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు మంజూరు కాగా రూ.5.95 కోట్లతో 12 భవన నిర్మాణాలు పూర్తి అయినవని, మిగిలిన నిర్మాణాలు పురోగతిలో ఉన్నవని తెలిపారు. ఎంజిఎన్ ఆర్ఈజిఎస్ కింద సిసిరోడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.118.32 కోట్లతో 2528 పనులు మంజూరు కాగా రూ.34.47 కోట్లతో 718 పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన 202 పనులకు రూ.7.60కోట్ల అంచనాలతో నిధులు విడుదల కావడం జరిగిందని, ఇందులో రూ.2.13కోట్లతో 82 పనులు పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. రహదారులు, రోడ్లనిర్మాణంలో భాగంగా జీడీ నెల్లూరు నియోజకవర్గంలో 108.200 కి.మీల పొడవు గల స్టేట్ హైవే, 238.097 కి.మీ ల పొడవు గల మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లు, 48 కి.మీల పొడవు గల ఇతర రోడ్లు మొత్తం 394.297 కి.మీల పొడవు రోడ్డు నిర్మాణాలు ఉన్నాయని తెలిపారు. 2019 -24 సంవత్సర కాలంలో జీడీ నెల్లూరు నియోజకవర్గ పరిధిలో దాదాపు రూ.1789.50కోట్లతో 87.79 కి.మీల బిటిరోడ్డు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు.

నిరుపేదలకు ఇల్లు నిర్మించడంలో భాగంగా జీడీనెల్లూరు నియోజకవర్గంలో రూ.187 కోట్లతో 10,407 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాగా రూ.128.94 కోట్లతో 6,452 ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జగనన్న హౌసింగ్ లేఅవుట్‌లలో ఇంటింటికీ తాగునీరు సరఫరాలో భాగంగా 5,525గహాలకు తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేశామని, 5408 గహాలకు నూతన విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడమైనదని తెలిపారు.

పూతలపట్టు నియోజకవర్గ ప్రగతిని కలెక్టర్ మంత్రులకు వివరించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలలో భాగంగా పూతల పట్టునియోజకవర్గానికి సంబంధించి రూ.35.85 కోట్లతో 98 గ్రామ సచివాలయాలు మంజూరు కాగా, రూ.27.28కోట్లతో 69 భవననిర్మాణాలు, రూ.18.76కోట్లతో 95 రైతు భరోసా కేంద్రాలు మంజూరు కాగా రూ.14.04 కోట్లతో 59 ఆర్‌బికె భవనాలు, రూ.11.91 కోట్లతో 68 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు మంజూరు కాగా రూ.7.58 కోట్లతో 26 భవన నిర్మాణాలు పూర్తి అయినవని, మిగిలిన నిర్మాణాలు పురోగతిలో ఉన్నవని తెలిపారు. ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద సిసి రోడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.33.17కోట్ల అంచనా వ్యయంతో 778 పనులు మంజూరు కాగా రూ.16.26 కోట్లతో 353 పనులు పూర్తి కాబడినవని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన 306 పనులకు రూ.9.45కోట్ల అంచనాలతో నిధులు విడుదల కావడం జరిగిందని, ఇందులో రూ.2.52 కోట్లతో 97 పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

రహదారులు, రోడ్లనిర్మాణంలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలో 41.250 కి.మీల పొడవు గల స్టేట్ హైవే, 336.677 కి.మీ ల పొడవు గల మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లు, 41.40 కి.మీ ల పొడవు గల ఇతర రోడ్లు మొత్తం 419.327 కి.మీల పొడవు రోడ్డు నిర్మాణాలున్నాయని తెలిపారు. నిరుపేదలకు ఇల్లు నిర్మించడంలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గంలో రూ.239.5 కోట్లతో 13,307 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాగా రూ.169 కోట్లతో 7,182 ఇళ్ళ నిర్మాణం పూర్తికావడం జరిగిందని తెలిపారు. జగనన్న హౌసింగ్ లేఅవుట్‌లలో ఇంటింటికీ తాగునీరు సరఫరాలో భాగంగా 5,967 గహాలకు తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్, పిఆర్, ఎపిఎస్పిడి సిఎల్, ఆర్ అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు విజయ్‌కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కష్ణారెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, శంకర్‌బాబు, జడ్పీ సిఈఓ ప్రభాకర్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ప్రభావతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ నాయక్, డ్వామా పిడి గంగా భవానీ, సిపిఓ ఉమాదేవి, డిపిఓ లక్ష్మీ, ఆర్‌టిసి ఆర్ఎం జితేంద్రనాధ్ రెడ్డి, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, పట్టుపరిశ్రమ శాఖల అధికారులు మురళీ కష్ణ, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, శోభారాణి, డిఎస్‌ఓ శంకరన్, డీఈఓ విజయేంద్ర రావు, సమగ్ర శిక్ష ఎపిసి వెంకట రమణారెడ్డి, సంక్షేమశాఖల అధికారులు రాజ్యలక్ష్మీ, చిన్నారెడ్డి, మూర్తి, రబ్బానీ బాష, చిత్తూరు, నగరి ఆర్డిఓలు రేణుకా, సుజన పాల్గొన్నారు.

సంజీవిని ఆరోగ్యకేంద్రం ప్రారంభం

ఎన్‌టిఆర్ ట్రస్టు సేవలు ఎంతో ఆనందం..



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతునన నారా భువనేశ్వరి

నారా భువనేశ్వరి కుప్పం పర్యటన విజయవంతం

ప్రజాశక్తి- కుప్పం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం పర్యటన విజయవంతంగా ముగిసింది. మంగళవారం నాడు నారా భువనేశ్వరి కుప్పంలో పర్యటిస్తూ అనేక సేవాకార్యక్రమాలను కుప్పం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చారు. ముందుగా మంగళవారం ఉదయం పట్టణంలోని తిరుపతి గంగమాంబ దేవాలయానికి చేరుకున్న ఆమె అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ పూజారుల బందం సాంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభంతో ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని ప్యాలెస్ రోడ్డులో సంజీవిని ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి నందమూరి తారక రామారావు నమ్మిన సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని నిజం చేస్తూ ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ప్రజాసేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో భాగంగా కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించాలన్న సదుద్దేశంతో సంజీవిని ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా సుమారు 200కు పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, అందులో నిర్ధారణమైన వ్యాధులకు సంబంధించిన చికిత్సను ఉచితంగా అందించడంతోపాటు ఔషధాలను సైతం ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అనంతరం మొబైల్ క్లినిక్‌ను ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చారు. ఇందుకోసం ఎన్టీఆర్ ట్రస్టు తరుపున వాహనాన్ని ఏర్పాటు చేసి అందులో ప్రజలకు అవసరమైన వైద్యపరీక్షలు, మందులు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ వాహనం ద్వారా గ్రామ ప్రాంతాలలోని ప్రజలకు ఆయా గ్రామాలలో అక్కడికక్కడే ప్రజలకు అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించి వైద్యుని సలహాతో ఉచితంగా చికిత్సను అందించడంతోపాటు మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెద్దబంగారునత్తం గ్రామపరిధిలోని ధర్మరాజుల దేవస్థానం ప్రాంగణంలో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. సుమారు నాలుగు వందల మందికి పైగా వైద్య పరీక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన డాక్టర్ బిటి ప్రశాంత్ కుటుంబం

గుడుపల్లి: మండలం సోడిగానిపల్లి గ్రామపంచాయతీ రాళ్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ బిటి.ప్రశాంత్ కుటుంబం మంగళవారం కుప్పం నియోజకవర్గానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వర్‌ని కలిశారు. వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గానికి నిరుపేదలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎల్లవేళలా వైద్యసదుపాయం కల్పిస్తూ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో ఆసుప్రతి ఏర్పాటు చేయడం పట్ల తమ కుటుంబ సభ్యులు డాక్టర్ బిటి. తేజస్విని, మాజీ ఎంపిటిసి టిఎం.బాలచంద్రన్, మాజీ ఎంపీపీ లక్ష్మి సోమశేఖర్, మాజీ సర్పంచ్ తమ్మే గౌడు తదితరులు భువనేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు.



నారా భువనేశ్వర్‌ని కలిసిన డాక్టర్ బిటి ప్రశాంత్ కుటుంబం

పారిశుధ్య పనులు ఆకస్మిక తనిఖీ



పారిశుధ్య పనులు తనిఖీ చస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక పరిధిలో 43, 44వ వార్డుల పరిధిలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులు, పారిశుధ్య నిర్వహణను నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమిషనర్ రంగాచారి వీధి, పాత మార్కెట్ వీధి, బ్రాహ్మణ వీధి, బజార్ వీధి ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. వీధుల్లో ఎక్కడా వ్యర్థాలు ఉండరాదని, తడి,పొడిగా వేరుచేసి తరలించాలన్నారు. పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు తమ విధుల నిర్వహణకు సంబంధించి రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. అనంతరం మురుగునీటి కాలువల నిర్మాణపనులను తనిఖీ చేశారు. మురుగునీటి కాలువల నిర్మాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధానంగా నీటిప్రవాహానికి ఇబ్బంది లేకుండా లెవెలింగ్ ఉండాలన్నారు. కాలువల నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. నిర్మాణపనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పనులు త్వరగా పూర్తిచేసేలా సమన్వయం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ వెంకట ప్రసాద్, ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థ లేకుండా పథకాలు

నేరుగా లబ్ధిదారులని ఖాతాకీ జమ చేస్తున్న ప్రభుత్వం

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఎలాంటి దళారీవ్యవస్థ లేకుండా సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందజేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళ త్తూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండలంలో ఆశత్తూరు సచివాలయం పరిధిలోని కొత్తూరు, ఆళ త్తూరు, టీటీ కండ్రిగ శీకాయపట్టిడ, లక్ష్మీపురం, సేకువారిపల్లి, ఈడిగపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కుమార్తె, సీనియర్ నాయకురాలు కపాలక్ష్మి, ఎంపీపీ లత, సర్పంచ్ పుష్పాంజలితో కలిసి ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి పనులకు ప్రజలు ఆకర్షితులై జగనన్న ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అర్హతే ప్రామాణికంగా అందుతున్న సంక్షేమాలు ప్రజలను ఆకర్షితులు చేస్తోందన్నారు. అనంతరం ఆకత్తూరు గ్రామంలో శిల్ప మాట్లాడుతూ వర్షం వస్తే రోడ్డు బురదమయంగా మారుతుందని మంత్రి దష్టికి తీసుకు రావడంతో స్పందించిన మంత్రి వెంటనే సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా టీటీ కండ్రిగకు చెందిన రైతు చిన్నబ్బ రైతుభరోసా అందలేదని చెప్పడంతో వెంటనే పరిశీలించి అందేలా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతుల భరోసా పథకం అందేలా చూడాలని ఏవా హేమలతను ఆదేశించారు. అలాగే శీకాయపట్టిడ, ఈడిగపల్లి గ్రామాల్లో విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మంత్రికి చెప్పడంతో వెంటనే విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేసి విద్యుత్ లైన్లు నూతనంగా ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏడీఈ నాగరాజును ఆదేశించారు. టీటీడీ వారి ఆధ్వర్యంలో టీటీ కండ్రిగ గ్రామానికి మంజూరైన ఆలయ నిర్మాణాన్ని సందర్శించారు. టీటీ కండ్రిగ గ్రామస్తులు ఆరాధిస్తున్న పురాతన గంగమ్మ ఆలయానికి దారి లేదని రైతు అడ్డుకుంటున్నారని. గ్రామస్తులు మంత్రి దష్టికి తీసుకురావడంతో వెంటనే సర్వే చేసి డీకేటీనీ గ్రామస్తులకు అప్పగించాలని తహసీల్దార్ రవికుమార్‌ను ఆదేశించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, జిల్లా కోశాధికారి ధనంజయరెడ్డి వైస్ ఎంపీపీ కార్తీన్‌రెడ్డి, మండల కోప్షన్ మెంబర్ పట్నం ప్రభాకరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పురందర్, జిల్లా కార్యదర్శి గోపీ, మాజీ సర్పంచ్ ధర్మయ్య, నాయకులు క్రిష్ణారెడ్డి, సర్వేశ్వర్, ధనంజయవర్మ, జయకుమార్, శ్రీనివాసులు నాయుడు చిట్టి, ఏకాంబరం, లోకనాథరెడ్డి, రాము, చందురాజు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటి సిఎం

పంట వేసిన ప్రతిఎకరా..

ఈ-పంటలో నమోదు కావాలి : జెసి



చింతగుంట ఆర్‌బికెని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పంట వేసిన ప్రతి ఎకరా ఈ- పంటలో నమోదు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు మండలం చింతలగుంట ఆర్‌బికె పరిధిలో పీఎం కిసాన్ ల్యాండ్ సీడింగ్ ప్రక్రియను పరిశీలించారు. మండల పరిధిలో దాదాపు 220 రికార్డుల ల్యాండ్ సీడింగ్ కాలేదని వ్యవసాయ అధికారి వివరించగా ఈ ప్రక్రియకు సంబంధించి పూర్తివివరాలను రెండు రోజుల్లోగా రైతుల నుంచి సేకరించి ఈప్రక్రియను పూర్తిచేయాలని జెసి ఆదేశించారు. అలాగే ఎవరైనా చనిపోయిన వారు లేదా వేరే రాష్ట్రాలకు చెందిన వారు ఈజాబితాలో ఉంటే వాటిని ఎంఏఓ లాగిన్ ఇన్ ఎలిజిబుల్ చేయాలని అన్నారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ దేశంలోని రైతులకు ప్రయోజనం చేకూర్చాలనే ప్రధాన ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన అనే పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. మండలపరిధిలో జరుగుతున్న ఈ - పంట నమోదును పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళికష్ణ, తహశీల్దార్ మురళీ మోహన్, అధికారులు పాల్గొన్నారు.

గిడుగు అడుగులు తెలుగు భాషాభివృద్ధికి సోపానాలు



గిడుగు రామూర్తి చిత్రపటానికి నివాళ్ళు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగు భాష గురించి ఆధునిక పద్ధతిలో ఆలోచించిన తొలి బాషా విజ్ఞాని గిడుగు రామమూర్తి పంతులని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిడుగు తెలుగు వ్యవహారిక భాషకు పితామహుడుగా పరిగణించబడతారని, ఆయన బహుబాషా శాస్త్రవేత్త చరిత్రాకారుడు సంఘసంస్కర్త హేతువాది అని అన్నారు. కార్యక్రమంలో గహనిర్మాణ సంస్థ పిడి పద్మనాభం, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పిఇఎస్ పబ్లిక్ స్కూల్‌లో....

చిత్తూరు సమీపంలోని మోర్ధాన్‌పల్లి వద్దగల పిఇఎస్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. పిఇఎస్ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణబాబు తెలుగు భాషా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. తెలుగు ఉపాధ్యాయులు రుద్రయ్య నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో....

స్థానిక రామ్‌నగర్ కాలనీ కృష్ణదేవరాలయ స్ట్రీట్‌లోని హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో మంగళవారం గిడుగు రామూర్తి జయంతిని పురస్కరించుకొని ఘనంగా తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ భాస్కర్ విద్యార్థులు తెలుగు భాషా విలువలను తెలియజేశారు.

దేవీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో..

గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా మంగళవారం గిరిమ్స్‌పేట దేవీఇంగ్లీషు మీడియం పాఠశాలలో తెలుగు భాషాదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ ఎన్ఆర్.ప్రసాద్, తెలుగు టీచర్ ఓబుల్‌పతి తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారు.

జిల్లా పరిషత్‌లో... జిల్లా పరిషత్‌లో తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ సిఈఓ ప్రభాకర్‌రెడ్డి గిడుగు రామూర్తి చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు.

యాదమరి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కె.గొల్లపల్లి, యాదమరి ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాద్యాయురాలు ఏపీ లలిత, ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, సుల్తాన్, మహేష్, షణ్ముగం, నీలవేణి, రాజరాజేశ్వరి, మంజుల, మదన్ మోహన్‌రెడ్డి, కనకాచారి, మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

పలమనేరు: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పలమనేరు ఎంఈఓలు పి.లీలారాణి, బాలసుందరం, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: ఆధునిక తెలుగు సాహిత్య వైతాళికులు గిడుగు అడుగులలో తెలుగు భాషాభివద్ధికి సోపానాలని డీఎంపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం కేశవులు అన్నారు. జాతీయ తెలుగు భాషాదినోత్సవాన్ని పురస్కరించుకుని గిడుగు వెంకట రామూర్తి జయంతి, జాతీయ క్రీడాదినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కత్తెరపల్లి ఉన్నత పాఠశాలలో జిల్లా కామన్ ఎగ్జామినేషన్ కార్యదర్శి హేమారెడ్డి ఆధ్వర్యంలో, ఆర్కేఎస్సార్, పాదిరికుప్పం, ఆర్కేవీబీపేట, కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీకళాశాల, ప్రభుత్వ జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్)లో తెలుగు జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



కార్వేటినగరం

సోమల: మండల కేంద్రమైన సదుం సమీపంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మాతభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగు భాష ఔన్నత్యం గురించిన పాటలను విద్యార్థులు పాడి వినిపించారు. అలాగే మండల కేంద్రమైన సోమల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మాతభాషా దినోత్సవ వేడుకలను కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



పలమనేరు..

విజయపురం: మండలంలోని ఉత్సవాలు శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ ఆధ్వర్యంలో తెలుగు భాష ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు వెంకటేశులు, వెంకమరాజు, విజయ చంద్రిక, రాధా కుమారి, సునీత, గోపి, జ్ఞాన ప్రసాద్, విజయ్ వర్మ, విజయకుమార్ పాల్గొన్నారు

గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ వి.పళని ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ పులికొండ సుబ్బాచారి రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బంగారుపాళ్యం: మండలంలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం, జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. తెలుగు ఉపాధ్యాయులు జయప్రకాష్, వెంకటరమణ, వేణురెడ్డి, షంషేర్, వెంకటస్వామి కేశవులు, దేవకి, విజయకుమారి, శుభలక్ష్మి, అన్నపూర్ణాదేవి, శిరీష పాల్గొన్నారు



బంగారుపాళ్యం

వెదురుకుప్పం: మండలంలోని డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోకళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా

యాదమరి చిత్రకారుని చిత్రకళా స్పందన

కె.దామోదరాచారి తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు చిత్రాన్ని వైవిధ్యంగా రూపొందించారు.

చిత్రం పేరు : చిచ్చర పిడుగు గిడుగు

కాదేదీ కవిత కనర్హం అన్నట్టు గిడుగు రామమూర్తి చిత్రాన్ని న్యూస్ పేపరపై కొల్లేజ్ టెక్నిక్ తో కొంత భాగం కొన్ని సంబంధిత పదాలను ఒక క్రమపద్ధతిలో అతికించి నీటి రంగులతో చిత్రించడమైనది.





విజయపురం..

'తుడా పరిధిలో వెదురుకుప్పంను చేర్చాలి'

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద జనసేన ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పొన్న యుగంధర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. యుగంధర్ మాట్లాడుతూ తుడా పరిధిలో వెదురుకుప్పం 32 కిలోమీటర్ల దూరంలో ఉండగా, ఈ మండలం తిరుపతి జిల్లాకి తుడా పరిధిలో ఉందని, జిల్లాలో రెండు పదవులున్న మంత్రి పెద్దిరెడ్డి రొంపిచర్ల, పులిచర్ల మండలాలను తిరుపతిలో కలిపినప్పుడు అదే జిల్లాలో మూడు పదవులు ఉన్న ఉప ముఖ్యమంత్రి ఒక మండలాన్ని కలపలేడా అని ప్రశ్నించారు. రోజా చేసిన పనిని స్వామీ చేయలేడా అని ఎద్దేవా చేశారు. ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి ముమ్మాటికీ అసమర్ధుడే అని నొక్కి వక్కాణించారు. ఒక వారంలో ఉమ్మడి కార్యకర్తల ప్రణాళిక ప్రకటిస్తామని, వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపేంత వరకు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం, యతీశ్వర్‌రెడ్డి, అధ్యక్షులు కావలి సతీష్, వెంకటేష్, హరినాథ్‌రెడ్డి, తులసిరామ్, రషీద్, సాయికుమార్, బెనర్జీ పాల్గొన్నారు.

చిన్నతయ్యురు రోడ్డుకు మోక్షం



ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: మండలంలోని చిన్నతయ్యూరు గ్రామ రోడ్డుకు డిప్యూటీ సీఎం చొరవతో మోక్షం లభించిందని మాజీసర్పంచ్ తోటిబాబు అన్నారు. మంగళవారం తయ్యూరు మాజీ సర్పంచ్ తోటి బాబు ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణపనులు శరవేగంగా నిర్వహించారు. ఈసందర్భంగా. ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో మా గ్రామానికి రోడ్డు నిర్మించాలని ఎన్నిసార్లు అధికారులకు నాయకులకు మొరపెట్టుకున్నా స్పందించిన దాఖలాలు లేవన్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో చిన్నతయ్యూరు గ్రామాన్ని సందర్శించినప్పుడు సరైన రోడ్డు సౌకర్యం లేని విషయాన్ని తెలియజేసిన వెంటనే డిప్యూటీ సీఎం స్పందిస్తూ సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించడం కోసం ఓహెచ్ఆర్ వాటర్ ట్యాంక్, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం చేశారు. గ్రామ సమస్యను గుర్తించి పరిష్కరించడం పట్ల గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి జ్యోష్న, ఇంజనీరింగ్ ఎస్టేట్ కుమార్, నాయకులు మోహన్, బాబు, అనిల్ పాల్గొన్నారు.

ఫ్యాకల్టీ డెవలప్మెంట్‌పై అవగాహన

ప్రజాశక్తి -గంగవరం: స్థానిక మదర్ థెరిసా విద్యాసంస్థలులో మంగళవారం ఈసీఈ ఇంజనీరింగ్ విభాగంలో రీసెంట్ ట్రేడ్ ఇన్ సింగిల్ అండ్ ఇమేజ్ ప్రాసెసింగ్ అండ్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల రెస్పాండెంట్ రవీంద్రబాబు తెలిపారు. అంతేకాకుండా పేకాలిటీ డెవలప్ మెంట్ అన్న అంశంపై కూడా వారం రోజులు పాటు తరగతుల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ ఈసీఈ విభాగం వరదరాజ్యం మాట్లాడుతూ కళాశాలలో ఇలాంటి అంశాలపై అవగాహన కలిగిస్తే అధ్యాపకులతో పాటు విద్యార్థులు కూడా నూతన మార్పులు తెలుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు.

నంజంపేటలో ఉచిత పశువైద్యశిబిరం

ప్రజాశక్తి- సోమల: మండలంలోని నంజంపేట బస్టాండ్ కూడలిలో ఉచిత పశువైద్యశిబిరాన్ని పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పశు సహాయ సంచాలకులు శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో వైద్యాధికారిని చందన ప్రియ 85 పశువులకు పిడుదుల మందు పిచికారి చేయడం, 18 దూడలకు నట్టల నివారణ మందు తాపించడం, పలు వ్యాధిగ్రస్త పశువులకు వైద్యం అందజేసినట్టు తెలిపారు. పాడిపశువుల పెంపకంలో తీసుకోవాల్సిన మెలకువలు జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ జిన్నా, పశు వైద్య సిబ్బంది తేజ, రైతులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఉచిత వైద్యశిబిరం



ప్రజాశక్తి-సోమల: మండలం నంజంపేట గ్రామ సచివాలయంలో సోమల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 25 మందికి జ్వరం, దగ్గు, జలుబు ఇతర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు మాత్రలను పంపిణీ చేశారు. వైద్యాధికారి జయసింహ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, దోమలు వద్ధి చెందకుండా ఉండాలంటే మురుగునీటిని ఇంటి చుట్టూ లేకుండా చూసుకోవాలని అదేవిధంగా దోమలు సాయంత్రం వేళల్లో ఇంటిలోకి రాకుండా వేపాకు పొగ వేసుకొని దోమతెరలు వాడి వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్ఓ అమర్నాథ్, ఎంఎల్‌హెచ్ పి రేణుక, ఏఎన్ఎం శారద, ఆశా కార్యకర్తలు కుమారి, మల్లీశ్వరి, ఆయేషా పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీలు



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని సచివాలయ పరిధిలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా గంగినాయనిపల్లిలోని ఆర్బికే, తీర్థం హౌసింగ్, ఆలపల్లిందు రీసర్వే, బైరెడ్డిపల్లి కేంద్రంలోని చౌకదుకాణాలను, వైయస్సార్ హెల్త్‌క్లినిక్, కడప నత్తం నాడు-నేడు పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. తహశీల్దార్ కుమార్‌స్వామి, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్:
అన్నిశాఖల అధికారులు సమన్వయంతో ముఖ్యమంత్రి నగరి పర్యటన విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి ముఖ్యమంత్రి నగరి పర్యటన విజయవంతంపై అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమిష్టి కషి, సమన్వయంతో ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ముఖ్యమంత్రి నగరి పర్యటనను విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉన్నాయని, ఉంటే వాటిని మళ్ళీ జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఇరిగేషన్, పిఆర్, ఎపిఎస్పిడిసిఎల్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు విజయ్ కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కష్ణారెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, శంకర్ బాబు, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రభావతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ నాయక్, డ్వామా పిడి గంగా భవానీ, సిపిఓ ఉమాదేవి, డిపిఓ లక్ష్మీ, ఆర్‌టిసి ఆర్ఎం జితేంద్రనాథ్‌రెడ్డి, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, పట్టు పరిశ్రమశాఖల అధికారులు మురళీకష్ణ, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, శోభారాణి, డిఎస్ఓ శంకరన్, డీఈఓ విజయేంద్రరావు, సమగ్రశిక్ష ఎపిసి వెంకట రమణారెడ్డి, సంక్షేమశాఖ అధికారులు రాజ్యలక్ష్మి, చిన్నారెడ్డి, మూర్తి, రబ్బానీ బాష, చిత్తూరు, నగరి ఆర్డిఓలు రేణుకా, సుజన పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై స్పందించండి....

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యేకు తెలుపుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- యాదమరి: ప్రజాసమస్యలపై వెంటనే స్పందించండని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం 14 కండ్రిగ గ్రామపంచాయతీ పరిధిలోని ముస్లింవాడ, మోటాన్నంపల్లి, చిన్నంపల్లిక్రాస్ గ్రామాల్లో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించారు. ఈ సందర్భంగా ముస్లింవాడ గ్రామంలో గడపగడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి వారి కుటుంబానికి ప్రభుత్వపరంగా అందుతున్న సంక్షేమపథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విచారించారు. డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల వ్యవస్థను మరింత మెరుగుపర్చాలని ప్రజలు వారి దష్టి తీసుకొచ్చారు. అర్హులైన వారికి పక్కా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే సచివాలయ సిబ్బంది ప్రతిఒక్కరూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. గ్రామంలో ప్రజలు తమ గ్రామానికి సిమెంట్ రోడ్లు కావాలి ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో జెడ్‌పి వైస్‌చైర్మన్ బి.ధనుంజయ రెడ్డి, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు, ఉపాధ్యక్షులు హరి నారాయణ రెడ్డి, రవీంద్ర, మనోహర్, మనోహర్ రెడ్డి, తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజ్, ఎస్సై సుమన్, హౌసింగ్ ఏఈ బాపిరాజు పంచాయతీరాజ్, ఇరిగేషన్ నవీన్, ఏపీఎం కల్పలత రెడ్డి, ఏపీవో బాల పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ప్రాంగణంలో న్యాయవిజ్ఞాన సదస్సు మంగళవారం నిర్వహించారు. న్యాయవాది ఎల్.భాస్కర్, ఏపీపీ రంజిత్ షా, మండల విద్యాశాఖ అధికారి లీలారాణి, గర్ల్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ లతా, మహిళా కానిస్టేబులు ఉమామహేశ్వరి, హేమలత శ్రీదేవి, నాగమణి పాల్గొన్నారు. న్యాయవాది భాస్కర్ మాట్లాడుతూ పిల్లలకు అవసరమైన చట్టాలపై అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారి లీలారాణి మాట్లాడుతూ పిల్లలు ఉన్నతస్థాయికి వెళ్లాలన్నా లేక చెడు ప్రభావాలకు అలవాటు పడాలన్న ఈదశలోనే జాగ్రత్తగా ఉండాలని సూచించారు మహిళ పోలీసులు మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, ఉమెన్ ట్రాఫ్కింగ్ గురించి వివరించారు. అనంతరం గంగవరం, బైరెడ్డిపల్లి, వీ.కోట మండలంలోని గర్ల్స్‌హైస్కూల్లో కూడా న్యాయ విజ్ఞాన నిర్వహించారు.

'సీఎం పర్యటనతో నగరి ప్రజలకు ఒరిగింది శూన్యం'

నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గాలి భాను ప్రకాష్



ప్రజాశక్తి- నగరి
సీఎం జగన్ నగరి పర్యటన వలన నగరి ప్రజలకు ఒరిగింది శూన్యం అని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గాలి భానుప్రకాష్ ఎద్దేవా చేశారు. నగరి టిడిపి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం పర్యటనకు రూ.10కోట్లు ఖర్చు పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. నాడు పాదయాత్రలో ఇచ్చిన ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నామని అని చెప్పగలిగరా, నాడు నగరి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మెల్యే ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. జగన్ భజన చేసుకోవడానికి ఇన్ని కోట్లు ప్రజా ధనం వధా చేస్తారని విమర్శించారు. సీఎం హోదాలో నగరికు ఏమైనా వరాలు కురిపిస్తారని ఆశించిన జనానికి నిరాశ మిగిలిందని, పవర్ లూమ్ కార్మికులకు 500 యూనిట్స్ ఉచిత విద్యుత్ హామీ, గాలేరు -నగరి 6 నెలల్లో పూర్తి చేస్తామన్నారు ఆ సంగతి, గాజుల మండ్యం షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామన్న హామీ ఏమైందని, ఎప్పుడో ఇచ్చిన ఉద్యోగుల బకాయిలు జీఓ ఇక్కడికి వచ్చి ఇచ్చినట్లు బిల్డప్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఉద్యోగుల బకాయిలు ఇచ్చేసి ఫ్యాక్టరీను అమ్మేయ్యాలని చూస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. నింద్ర నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు చెల్లించాల్సిన బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. మాట తప్పను, మడమ తిప్పను అన్న అయన నగరి విషయంలో అన్నీ మాటలు తప్పారని, మడమ తిప్పారని ఆరోపించారు. ఇక మీ మాటలు నమ్మి మోసపోయింది చాలని, మిమ్మల్ని ఎప్పుడెప్పుడు ఇంటికి పంపిద్దామని రాష్ట్రప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర టిఎన్‌టియుసి సెక్రటరీ బాలాజీ, రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ ఖాదర్ భాయ్, మాధవ నాయుడు, రొక్కం బాలాజీ, షణ్ముగ రెడ్డి, జ్యోతినాయుడు, మీరా, రమేష్ బాబు, శివకుమార్ రెడ్డి, గాలి జీవరత్నం నాయుడు, రమేష్ రాజు పాల్గొన్నారు.

తెలుగు కీర్తిని చాటిన మహనీయుడు ఎన్టీఆర్

సంబరాలు చేసుకున్న టీడీపీ శ్రేణులు

ప్రజాశక్తి- పలమనేరు:
తెలుగువారి కీర్తిని దశదిశల చాటిన గొప్ప మహనీయుడు నందమూరి తారక రామారావు అని పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఆయన స్మారకార్థం జాతీయ స్థాయిలో గుర్తింపునిస్తూ వందరూపాయల నాణెంని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము రెండ్రోజుల క్రితం ఆవిష్కరించిన విషయం తెలిసిందే. దీనిపై తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పలమనేరులో సంబరాలు చేసుకున్నారు. మంగళవారం స్థానిక అగ్రికల్చర్ మార్కెట్‌యార్డు వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన్ను స్మరించుకున్నారు. అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. నాయకులు ఆర్‌బిసి కుట్టి, నాగరాజు, సోమశేఖర్, మదన్, శ్రీధర్, మాబాషా, అమానుల్లా, లోకేష్, శ్రీనివాసులు, బాబాజాన్, నదీం, సురేంద్ర, వెంకటరమణ, పురుషోత్తం, ప్రమీల, పర్వీన్ పాల్గొన్నారు.



'ప్రజాసంపదను దోచుకుంటున్న సీఎం'



ప్రజాశక్తి -గంగాధరనెల్లూరు: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాసంపదైన ఇసుకలో దోపిడీ చేసి వేల కోట్లు రూపాయలను సీఎం జగన్ మోహన్ రెడ్డి అక్రమంగా సంపాదించారని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామస్, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు మబ్బు దేవనారాయణ రెడ్డిలు ధ్వజమెత్తారు. ఇసుక సత్యాగ్రహంలో భాగంగా మండలంలోని కొట్రకోన పంచాయతీ గారంపల్లె వద్ద మంగళవారం నీవానది ఇసుక రీచ్‌లో పలువురు టిడిపి నేతలు ఇసుక డంప్, ట్రాక్టర్లకు యంత్రాలతో ఇసుక లోడ్ చేస్తుండగా వారిని అడ్డుకుని ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డీటీ తులసీరామ్, పోలీస్‌స్టేషన్లో ఎఎస్ఐ ఆంజనేయులు రెడ్డిలకు ఇసుక దోపిడీని నివారించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మండల టిడిపి అధ్యక్షులు స్వామిదాస్, రుద్రయ్య నాయుడు, చెంగల్‌రాయ యాదవ్, జయశంకర్ నాయుడు, లోకనాథరెడ్డి, నాయకులు కష్ణమ నాయుడు, శ్రీధర్ యాదవ్, హరిబాబు నాయుడు, జ్యోతియాదవ్, కోదండరెడ్డి, నీరజాక్షులురెడ్డి, ప్రసాద్, శేఖర్ రాజు, గుండయ్య, పెనుమూరు రెడ్డప్ప, నాగేశ్వరరాజు, అరుల్, సగికుమార్, పాల్గొన్నారు.

ఎంపీడీఓగా మధుసూదనరెడ్డి



ప్రజాశక్తి- గంగవరం: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎస్.మధుసూదనరెడ్డి మంగళవారం భాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం బంగారుపాళెం ఎంపీడీఓగా పనిచేస్తూ బదిలీపై గంగవరం మండలానికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న తాజ్‌మస్రూర్ గుడిపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బంగారుపాళ్యం: ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన గోడ పత్రికలను మాజీ వైస్ ఎంపిపి హిమాకర్‌రాజా, మాజీ సర్పంచ్ కష్ణమూర్తి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 6వ తేదీ శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు బంగారుపాళ్యం రాజావీధిలోని ప్రబోధ సేవాసమితి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరుగనున్నట్లు తెలిపారు. బంగారు పాళ్యం కమిటీ అధ్యక్షులు బాలాజీ, ధనంజయ, కమిటీ సభ్యులు హర్షవర్ధన్, లత, చాముండేశ్వరి, రామతులసి, విమలమ్మ, రెడ్డెమ్మ, శాంతమ్మ, హేమంత్ పాల్గొన్నారు.

నాడు- నేడు పనులు పరిశీలన



వెదురుకుప్పం: మండలంలోని కొమరగుంట, ఇనాం కొత్తూరు పంచాయతీలో ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను మంగళవారం ఎంపీపీ బండి నాగరాణి జడ్పిటిసి చలంపాలెం సుకుమార్ పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేయాలని, నాణ్యతతో నిర్మించాలని ఆదేశించారు. సర్పంచులు ద్రాక్షాయని, మమత, ఎంపీటీసీ ముని చంద్రారెడ్డి, పిఏపిఆర్డి పురుషోత్తం, డిడిఓ కుమార్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

కార్వేటినగరం: మండలంలోని ఆర్కేవిబిపేట సచివాలయం రాజులకండిగా గ్రామంలో వర్షకాలం ముందస్తు చర్యలో భాగంగా మంగళవారం సీజనల్ వ్యాధుల పట్ల మండలం వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ అవగాహన కల్పించారు. డాక్టర్ మాట్లాడుతూ దోమకాటు వలన డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, పైలేరియా వంటి వ్యాధులు ప్రభలుతాయని, నీటినిల్వలు లేకుండా చూడాలన్నారు. ఇంట్లో కిటికీలకు మేస్ ఏర్పాటు చేసుకువాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాసిబ్బంది నాగరాజు, రెడ్డమ్మ, అంబరిష్ రాజు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ సమావేశం

బంగారుపాళ్యం: మండల సర్వసభ సమావేశం ఈనెల 31 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని ఇన్చార్జ్ ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించారా లేదా అనే సమాచారంను పూర్తిగా నివేదికలను తయారు చేసి సమాచారాన్ని సేకరించి మండల అధికారులు సమావేశానికి హాజరుకావాలని ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటీసీలు సమావేశంలో పాల్గొనాలని తెలిపారు.

నేడు మండల సర్వసభ సమావేశం

ఎస్ఆర్ పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్‌పురం ఎంపీడీవో కార్యాలయంలో 30వ తేదీ జరిగే మండల సర్వసభ సమావేశానికి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు కో ఆప్షన్ నెంబర్ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యదర్శులు మండలస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడిఓ కృష్ణయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఐదు కేసుల్లో ముద్దాయికి ఆరు నెలల జైలు శిక్ష

ప్రజాశక్తి- సోమల:
మండలం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు కేసులలో 11 ద్విచక్ర వాహనాలు చోరీ చేసిన చౌడేపల్లి మండలం దుర్గసముద్రం గ్రామానికి చెందిన సంతోష్ (19) అనే ముద్దాయికి పుంగనూరు ఫస్ట్ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి.సింధు ఆరు నెలల జైలు విధించినట్లు సోమల ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గతంలో పనిచేసిన సదుం ఎస్సై మారుతి ద్విచక్ర వాహనాల చోరీ కేసులో పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి, సాక్ష్యాలను పొందుపరిచి, చాకచక్యంగా వ్యవహరించడం జరిగిందని ఈ కేసుకు సంబంధించి ఏపిపి రామకష్ణ సాక్షులను విచారించి నేరస్తుడికి శిక్ష పడటానికి ఎంతో కషిచేశారని ఎస్ఐ తెలిపారు. కాగా సాక్షులను కోర్టుకు హాజరు పరచడంలో ముద్దాయికి శిక్ష పడడంలో ప్రస్తుత సోమల ఎస్సై వెంకట నరసింహులు ఎంతో కషి చేశారని సిబ్బంది తెలిపారు.

'సమరభేరి'ని జయప్రదం చేయండి

సిపిఎం నాయకులు ఓబులరాజు

ప్రజాశక్తి- గంగవరం:
అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని సిపిఎం తలపెట్టిన సమరభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు ఓబుల్ రాజు కోరారు. మంగళవారం గంగవరం మండలంలోని నాయకులతో సమరభేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 30 నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించే సమరభేరిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు ఈశ్వర్, సుబ్రహ్మణ్యం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోండి

తహశీల్దార్‌కు టిడిపి వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న తెలుగుదేశం నేతలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం నేతలు మంగళవారం ఎన్ఆర్‌పేట పోలీస్‌స్టేషన్, చిత్తూరు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు కఠారి హేమలత, మోహన్‌రాజ్, శశికర్ బాబులు మాట్లాడుతూ చిత్తూరురూరల్ పధిలోని ఎన్ఆర్‌పేట పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమరవాణా సాగుతోందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పట్టించుకోకుండా అధికార పార్టీ ఇసుక దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలిపారు. అధికారులు, సచివాలయ సిబ్బంది సహకారంతో దోపిడికి పాల్పడుతున్న అధికార పార్టీకి చెందిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలు పాటించకుండా నీవా నదిలో ఇసుక తోడేయడంతో చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. గుడిపాల టిడిపి ఇన్‌చార్జి సుబ్రమణ్యం, మేసాక్, రాజశేఖర్, ప్రభుతేజ, ఈశ్వర్, దేవరాజులునాయుడు, రమేష్, ఉస్మాన్, బాలకృష్ణనాయుడు, చిట్టిబాబు, మల్లేశ్వర్ నాయుడు పాల్గొన్నారు.

పురవీధుల్లో ఊరేగిన వేణుగోపాలస్వామి

కార్వేటినగరం: తెపోత్సవ వేడుకలను పురస్కరించుకుని రెండవ రోజు మంగళవారం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామివారు పురవీధుల్లో అంగరంగవైభవంగా ఊరేగారు. వేకువజామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చన వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మూల విరాట్ను పట్టు వస్త్ర సుగంధర భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు ధర్మన భాగ్యం కల్పించారు. ఉదయం 9గంటలకు రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి ఉత్సవ విగ్రహాలకు వేద పండితులు. వేద మంత్రాల నడుమ స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువు దీర్చి పుర వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధ్యక్షుడు సురేష్ కుమార్, టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

బదిరి పాఠశాలలో అన్నదానం

ప్రజాశక్తి- నగరి: నగరి మున్సిపాలిటీ, ఏకాంబరం కుప్పంనకు చెందిన ప్రభాకరన్ సతీమణి స్వాతి జన్మదినాన్ని పురస్కరించుకుని మానసిక వికలాంగత్వంతో బాధపడుతున్న పిల్లలకంటూ ప్రత్యేకంగా నడుస్తున్న సిరిడ్స్ పాఠశాలలోని దాదాపు 50 మంది పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. వారి మధ్య తమ జన్మదినాన్ని జరుపుకున్నారు. దాత స్వాతి కుమారులు రోహిత్, దినేష్, కుటుంబ సభ్యులు పార్థిబన్, విజయ్, రవి, ఢిల్లీ, దయాలన్ పాల్గొన్నారు.

